ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తావిభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 25.06.2024 సమయం 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. జాతీయ ఆరోగ్య మిషన్ కింద రాష్ట్రానికి రావల్సిన సుమారు 693.13 కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.
2. రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు తమ ప్రభుత్వం కట్టుబడి వుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు.
3. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోని జూనియర్ డాక్టర్లు చేస్తున్న సమ్మె ఈరోజు రెండవ రోజు కొనసాగుతోంది. దీంతో సాధారణ ఆరోగ్య సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.
4. అధికార ఎన్డీఏ నుంచి బీజేపీ ఎంపీ ఓం బిర్లా, ప్రతిపక్ష ఇండీ కూటమి నుంచి కాంగ్రెస్ ఎంపీ కె. సురేశ్ స్పీకర్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు.

రేవంత్ రెడ్డి

జాతీయ ఆరోగ్య మిషన్ - ఎన్‌హెచ్‌ఎం కింద రాష్ట్రానికి రావల్సిన బకాయిలు 693.13 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని ఈరోజు ఆయన కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైద్యారోగ్య రంగంపై తెలంగాణ ప్రభుత్వం పెడుతున్న ప్రత్యేక శ్రద్ధను కేంద్ర మంత్రికి వివరించారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనలన్నింటిని తాము ఈ ఏడాది జనవరి నుంచి అమలు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకుగానూ 5 వేల 159 బస్తీ దవాఖానాలు సమర్ధంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. 2023-24 సంవత్సరానికి గాను మూడు, నాలుగు త్రైమాసికాల నిధులు 323.73 కోట్ల రూపాయలు కూడా పెండింగ్‌లో ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నందున కేంద్ర ప్రభుత్వం సహకరించాలని, ఎన్‌హెచ్‌ఎం బకాయిలు విడుదల చేయాలని ముఖ్యమంత్రి కోరారు.

పి.ఎన్

STRIKE

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోని సుమారు ఆరు వేల మంది జూనియర్ డాక్టర్లు చేస్తున్న సమ్మె ఈరోజు రెండవ రోజున కూడా కొనసాగుతోంది. ఈ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ఆరోగ్య సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమ్మె చేస్తున్న జూనియర్ డాక్టర్లతో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నిన్న జరిపిన చర్చలు అసంపూర్ణంగా ముగిశాయి. దీంతో జూనియర్ డాక్టర్లు - అత్యవసర సేవలు మినహా ఓపీ, ఐపీ సేవలకు దూరంగా ఉంటున్నారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు తమ సమ్మె

కొనసాగుతుందని జూడాలు స్పష్టం చేశారు. తమ స్టైఫండ్లను సక్రమంగా చెల్లించే వ్యవస్థ, మెరుగైన హాస్టల్ సదుపాయాలు, ఆసుపత్రి ఆవరణలో భద్రతా వంటి అంశాలను జూనియర్ డాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు.

PN

BHATTI

రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిర్మూలన దిశగా తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. హైదరాబాద్ నక్లెస్ రోడ్డులో నిర్వహించిన డ్రగ్స్ నిర్మూలన ర్యాలీని భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మాదక ద్రవ్యాల వాడకం వల్ల వ్యక్తులకు, సమాజానికి వాటిల్లే నష్టాల గురించి వివరించారు. మాదక ద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా పోరాడాలని, రాష్ట్రాన్ని కాపాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల నిరోధానికి – మాదక ద్రవ్య బ్యూరోకు సరిపడా నిధులు కేటాయిస్తామని హామీ ఇస్తూ డ్రగ్స్ వాడకం, అక్రమ రవాణాపై నిఘా పెట్టాల్సిందిగా సంబంధిత అధికారులను కోరారు. అన్ని గ్రామాల్లోను, డ్రగ్స్ నిరోధక కమిటీలను ఏర్పాటు చేయాలని, వీటి వాడకంపై పోలీసులకు సమాచార విధానాన్ని పటిష్టం చేయాలని కూడా ఆయన విజ్నప్తి చేశారు. డ్రగ్స్ వాడకంపై అనుమానం కలిగితే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని, సమాజం కూడా మాదక ద్రవ్యాల నివారణకు కలిసికట్టుగా కృషి చేయాలని భట్టి విక్రమార్క కోరారు.

MID-DAY

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

రైతు భరోసా పథక అమలుకు పటిష్ట కార్యాచరణ రూపొందిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. ఈ రోజు హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రణాళిక బోర్డ్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోదండ రెడ్డి, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం, రైతు భరోసా పథకం పై వ్యవసాయ మంత్రి అభిప్రాయ సేకరణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతుల నుండి అభిప్రాయ సేకరణను క్రోడీకరించి, రైతు భరోసా పై కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధనా అధికారి డాక్టర్ మల్లారెడ్డి ప్రస్తుత వానాకాలంలో వివిధ దశలలో ఉన్న పంటలకు సంబంధించి రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు.

PTC KHAMMAM

BONALU

హైదరాబాద్ లో బోనాల ఉత్సవాల కోసం ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని చర్యలూ తీసుకోవాలని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ లో ఈ ఉదయం బల్కం పేట ఎల్లమ్మ ఆలయంలో కళ్యాణోత్సవం ఏర్పాట్లపై మంత్రి వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఉత్సవాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని 20 కోట్ల రూపాయిలు కేటాయించిందని అన్నారు. బల్కంపేట దేవాలయంలో జులై 8 నుంచి 10 వరకు నిర్వహించే అమ్మవారి కళ్యాణం ఉత్సవాల సందర్భంగా చేసే ఏర్పాట్లను సమీక్షించారు.

MID-DAY

వరంగల్

హైద్రాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో వర్ధన్నపేట రైతు వేదిక నుండి కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్ తో కలిసి పాల్గొన్నారు. రైతుల అభ్యున్నతి కోసమే రైతు నేస్తం కార్యక్రమం నిర్వహిస్తున్నామని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఈరోజు హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ కలెక్టర్ ... వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు, ఆవిష్కరణలు క్షేత్రస్తాయిలోకి తీసుకెళ్లేందుకు రైతు నేస్తం పేరిట రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతుల అభ్యున్నతి కోసమే రైతు నేస్తం కార్యక్రమం నిర్వహిస్తున్నామని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.

పిటిసి వరంగల్

ధరణి

మెదక్ జిల్లా వ్యాప్తంగా ధరణి సమస్యలను స్పెషల్ డ్రైవ్ ద్వారా పరిష్కరించే విధంగా పగడ్బందీగా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా రేగోడు తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి పెండెన్సీ నివేదికలను సిబ్బంది పనితీరును తాసిల్దారును అడిగి తెలుసుకున్నారు.

MEDAK PTC

జనగామ

జనగామ జిల్లా - నర్మెట్ట మండలంలో కొంతకాలంగా నిలిచిపోయిన భూసార పరీక్షలకు నేల ఆరోగ్య కార్డుల ఎంపిక స్థానంలో సరికొత్తగా నేల ఆరోగ్య కార్డుల జారీకి రాష్ట్ర ప్రభుత్వం

సంకల్పించింది. ఇది తొలుత - జిల్లాకు ఒక మండలాన్ని ఎంపిక చేసి, తర్వాత దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా అమలుపరచాలని ప్రభుత్వం యోచిస్తోంది.

పిటిసి జనగామ

LS SPEAKER

అధికార ఎన్డీఏ లోక్ సభ స్పీకర్' అభ్యర్థిగా బీజేపీ ఎంపీ, మాజీ స్పీకర్ ఓం బిర్లా ఈ రోజు, నామినేషన్ దాఖలు చేశారు. ప్రతిపక్ష ఇండీ కూటమి నుంచి కాంగ్రెస్ ఎంపీ కె. సురేశ్ కూడా నామినేషన్ దాఖలు చేశారు. కాగా, స్పీకర్ పదవికి రేపు ఓటింగ్ నిర్వహిస్తారు. అంతకుముందు ప్రభుత్వం, ప్రతిపక్షం ఈ పదవిలో ఎంపిక విషయమై తర్జనభర్జన పడ్డాయి. పార్లమెంట్ ప్రాంగణంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ విలేకర్లతో మాట్లాడుతూ... మంత్రులు రాజ్ నాథ్ సింగ్, అమితషా, జె.పి.నడ్డా స్పీకర్ ఎంపిక విషయంలో కాంగ్రెస్ నాయకుడు కె.సి.వేణుగోపాల్, డి.ఎమ్.కె. ఎంపీ టి.ఆర్.బాలుతో చర్చించినట్టు చెప్పారు. అయితే బిర్లా అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసే ముందు డిప్యూటీ స్పీకర్ పేరును ప్రకటించాలని వారు కోరారనీ గోయల్ చెప్పారు. ప్రభుత్వం తిరస్కరించిన అంశాలనే ప్రతిపక్షం షరతులుగా విధిస్తోందని గోయల్ అన్నారు.

NSD

LS-OATH

కాగా, 18 వ లోక సభకు ఎన్ని ఎన్నికైన సభ్యులు, రెండరోజు నేడు ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ నుంచి బిజెపికి చెందిన అరవింద్ ధర్మపురి, కాంగ్రెస్ కు చెందిన సురేష్ కుమార్ షెట్కర్, ఏ.ఐ.ఎమ్.ఐ.ఎమ్ నుంచి అసదుద్దీన్ ఓవైసీ ప్రమాణ స్వీకారం చేశారు. నిన్న తొలి

రోజున 266 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేయగా ఈరోజు మిగిలిన సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తున్నారు.

NSD

సికిల్ సెల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఈరోజు స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో అన్ని అంగన్వాడి సెంటర్ల పరిధిలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు.

భద్రాద్రి కొత్తగూడెం, PTC

ALL INDIA RADIO : HYDERABAD

REGIONAL NEWS EVENING BULLETIN DATED 25th JUNE, 2024

SDP :BSR PAGE NO: 01.

**BHATTI:**

Deputy Chief Minister Mallu Bhatti Vikramarka said a concerted effort to eliminate drugs in the State will be made. The Deputy Chief Minister inaugurated a drug eradication rally at Jalavihar on Necklace Road in Hyderabad today. Speaking at the rally the deputy Chief Minister underscored the grave consequences of drug abuse on individuals and society. He said those who supply drugs are acting as anti-social forces, preying on vulnerable individuals and causing irreparable harm. He called upon people take a stand against this menace and protect the State. The Deputy Chief Minister assured to allocate sufficient resources to the Narcotic Bureau for the eradication of drugs, urging authorities to be vigilant in preventing the sale and transportation of illegal substances. He called for the establishment of drug eradication committees in all villages and emphasized the importance of strengthening the police information system to combat drug suppliers effectively. Bhatti Vikramarka also stressed the need for community involvement in the fight against drugs, urging citizens to report any suspicious activity. 14 MID-DAY